# నట్టు సచ్చింది

## నట్టు సచ్చింది

యం.యల్.ఎ. ఇంటి ముందు మోటారు సైకిల్ ఆపి, స్టాండ్ వేసాడు నాగ మల్ల రెడ్డి. ఆరు అడుగుల ఎత్తు, నల్లని చాయ అక్కడక్కడా నెరసిన జుట్టు మేలేసిన మీసాలు యాభై ఏళ్ళు ఉంటాయి. పంచె సర్దుకుంటూ లోపలికి పోయినాడు. వరండాలోనే దస్తగిరి వున్నాడు.

"దస్తగిరీ, సారు లేడా? సడి చప్పుడు లేదు"

"ఎర్రగుంట్లకు పెండ్లికి పోయినాడు రెండు గంటలకు వస్తాడు, నువ్వు కూర్చొన్నా, టిఫిన్ తెస్తా" అన్నాడు దస్తగిరి .

"ఇంటికాన్నే తిని ఎల్లబారినాగాని టి వుంటే తెపో" అని కుర్చీలో కూలబడే నాగమల్లా రెడ్డి.

"ఇప్పుడే తెస్తా " అని ఇంట్లోకి పోయినాడు దస్తగిరి.

జోబిలోంచి ఫోన్ తీసి నెంబర్ కొట్టినాడు రింగైంది "హెల్లో శంకరా ఎక్కడ " అన్నాడు. ఆవతల చేప్పేది విని "సరే పది నిమిషాల్లో జార్జ్ క్లబ్ కాడికి వస్తా " అని ఫోన్ పెట్టేసి, దస్తగిరి ఇచ్చిన టి తాగి, సిగిరేట్ట్ ముట్టించి, "విశేషాలు ఎమన్నా వున్నాయా దస్తగిరీ " అన్నాడు నాగమల్లారెడ్డి .

"వేంపల్లి కాడా గాలి కరెంటు పని సారుకు వచ్చింది 200 కోట్లు పని సరైన మనుసులకోసం ఎంపర్లాడుతన్నాడు

మా సారు " అన్నాడు దస్తగిరి.

"నా మేనల్లుడు ఎదో డిప్లమా చదివినాడు పనికివస్తాడేమో సారును అడుగుతా, నేను 3 గంటలకు వస్తానని సారుకు చెప్పు దస్తగిరీ " అని సిగిరెట్టు పారేసి నిలబడ్డాడు బయలుదేరడానికి.

"యాడికి పోడు పోన్నా నువ్వు రాపో " అన్నాడు దస్తగిరి.



–యమ్మనూరు ప్రభాకర రెడ్డి – 14/07/17

(ఒక రకం గడ్డి చేలో పడితే చేనంత అల్లుకుని ఎంత చేసినా చావదు,పంటకు చెడుపు.

**"ఒక చేలో నట్టు చంప –ఒక కావ్యము రాసినట్టు" – వై .సి .వి.రెడ్డి)**

# నట్టు సచ్చింది

గేటు తీసుకోని వస్తున్న మనినిసిని చూసి "ఏరా బిత్తిరిగా! పత్తా లేవు,బాగున్నావా!" అని పలకరించాడు.

"వైజాగ్ లో యం.యల్.ఎ . సారూ పని కాడ వున్యా" అన్నాడు బిత్తిరి.

"దస్తగిరీ! నేను 3గంటలకు వస్తా ఇదో ఈ వంద పెట్టుకో, బిత్తిరిగానికి ఓ పదో పరకో ఈ " అని బయలుదేరి నాడు .

"మల్లాడ్డి పని జోరుగా వుందే " అన్నాడు బిత్తిరి.

"నీళ్ళు వుంటే ఏ రైతైనా ఇట్నే వుంటాడు" అన్నాడు దస్తగిరి.

********

జార్జి క్లబ్ లోపల బండి పెట్టి, వరండాలో కుర్చీలో కూర్చొని శంకర కోసం చూస్తున్నాడు. శంకరం ఆవ్వ గారిది నాగమల్లరెడ్డి ఊరే. శంకరం లాయరు. ఎదురుగా కోర్టు గేటులో నుంచి వస్తూ కనపడ్డాడు శంకరం. క్లబ్ గేటు దగ్గరన్నుడే శంకరం మాటలాడ్డము మొదలుపెట్టినాడు.

" కూతురి పెండ్లిపత్రికలు తీసుకోని వూరి గుడిలో పూజా చేయించి, పసుపు కుంకుమ పట్టించుకోని, మరుసటిరోజు వస్తాను అన్నావు, ఒక వారం కాలే, రాలేదేం" అంటూ కూర్చున్నాడు.

"చెబుతాలే, తొందర ఎందుకు, ఆన్నం ఎట్లా పార్సిలా, హోటల్కు పోదామా" అన్నాడు నాగమల్ల రెడ్డి.

గేటు దగ్గర కలకలం. ఎవడో పిచ్చివాడు గేటును రాయితో కొడుతూ గట్టిగా అరుస్తున్నాడు.

శంకరం క్లబ్ బాయ్ సుభాన్ను పిలిచి డబ్బులిచ్చి, పిచ్చో నికి కుష్కు పెట్టించమన్నాడు, తనకు మందు,షోడా, వడలు తెమ్మన్నాడు.

"ఊరిలో ఎం జరిగిందో చెప్పు కొంత సమాచారం మా మామ నా చెవిన వేసినాడనుకో పూర్తిగా నీ నోటితో వినాల" ఆన్నాడు



–యమ్మనూరు ప్రభాకర రెడ్డి – 14/07/17

(ఒక రకం గడ్డి చేలో పడితే చేనంత అల్లుకుని ఎంత చేసినా చావదు,పంటకు చెడుపు.

**"ఒక చేలో నట్టు చంప –ఒక కావ్యము రాసినట్టు" – వై .సి .వి.రెడ్డి)**

# నట్టు సచ్చింది

పిచ్చోనికి కుష్కు పెట్టి, మందు తెచ్చి పెట్టాడు సుభాను. మందు తాగుతూ చెప్పమని  నాగమల్లరెడ్డిని తొందర చేస్తాడు. వడ తింటూ చెప్పడం మొదులుపెట్టాడు నాగమల్లరెడ్డి.

"పత్రికలు తీసుకోని ఊరికి పోయినానా, ఆ రోజు రాత్రి 10 గంటలకు మా జయుడు కరెంటు వస్తాది నాయనా, అరటి తోటకు నీళ్ళుపారగట్టి వస్తానని  పోయి నాడా , రాత్రి 2 గంటలకు కొండారెడ్డి  మడుసులు ఇద్దరు మా జయున్ని రెట్టలు పట్టుకొని నడిపించుకుంటూ వచ్చి మమ్ముల‌ను నిద్ర లేపినారు. ఏమైందిరా? అని వాళ్ళను అడిగా, కరెంటు కొట్టింది అని వాన్ని అరుగు మీద కూర్చో పెట్టి పోయినారు. వాన్ని ఇంట్లోకి తీసుకుపోయి నీళ్ళు తాపి ఏమైందిరా అని ఆత్రంగా అడిగా. వాడు విస్సుగ్గా లెక్కకట్టి కరెంటు పోలు వేసుకుని కనేక్షన్ తీసుకున్నింటే భాగుండే, ఇప్పుడు కట్టేలపైన లైను తీసుకుని పోయి నామా, ఒక తీగ గాలికి వూడి నాకు తగిలింది, గట్టిగా అరిసినా, యాడున్యాడో కొండారెడ్డి మామ కట్టె తీసుకుని లైను తప్పించి ప్రాణం పోసినాడు. మల్లా తోడిచ్చి ఇంటికి అంపినాడు. రేపు రిమ్స్ కు పోయి చూపించుకో మన్నాడు.

రిమ్స్ కు పోయి రెండు రోజులుండి అంతా పరవాలేదు అన్నాక ఇంటి కొచ్చినామా, వూరంతా గోల గోల రకరకాలుగా మాటలు, కథలంట! మా భార్య  చెప్పింది. ఇంటికొచ్చి 2 గంటలు కాలే, ఆ యమ్మి అదే కొండారెడ్డి భార్య వచ్చింది, "అబ్బిగానికి ఎట్టుంది చిన్నాయనా అంటూ". నేను బిత్తర పోయి, రామ్మీ  రామ్మీ  కూర్చో అన్నాను గబ గబా. ఆయమ్మి మా ఇంటి గడప తొక్కి 20 ఏండ్లు ఐపాయ పార్టీల కారణంగ. ఆడోళ్ళు, పిల్లోళ్ళు మాటల్లో బడిరి. ఇది  జరిగింది. నీకేం తెలునో చెప్పు, అన్నాడు నాగమల్లరెడ్డి."మీ రిద్దరు అదే నువ్వు కొండారెడ్డి రాజీ  అయినారు, మీ జయునికి కొండారెడ్డి కూతురిని చేసుకుంటున్నావని ప్రచారం జరుగుతోంది." అన్నాడు శంకరం.

"అదేం లేదే " అన్నాడు నాగమల్లరెడ్డి.

"వుంటే ఎం? " అని సుబాన్ను పిలిచి రెండు చికెన్ బిరియనిలు రాజదాని లో తెమ్మన్నాడు శంకరం.

గేటు దగ్గర పిచ్చోడు ప్రశాంతంగా నిద్ర పోతున్నాడు.

"మా యం .యల్.ఎ. తో మాట్లాడాలి " అన్నాడు నాగమల్లా రెడ్డి.



–యమ్మనూరు ప్రభాకర రెడ్డి – 14/07/17

(ఒక రకం గడ్డి చేలో పడితే చేనంత అల్లుకుని ఎంత చేసినా చావదు,పంటకు చెడుపు.

**"ఒక చేలో నట్టు చంప –ఒక కావ్యము రాసినట్టు" – వై .సి .వి.రెడ్డి)**

# నట్టు సచ్చింది

"మాట్లాడు తప్పకుండా, ఒప్పుకుంటాడు చూడు" అన్నాడు శంకరం.

"అంత బలంగా ఎట్లా చెప్తావు?" అన్నాడు నాగమల్లరెడ్డి.

"3 ఏండ్ల నుండి చెరువు నిండుతాంటే మీరు కడుపు నిండిన  పిచ్చోని మాదిరి నిమ్మలంగా వుండరా లేదా? మన నాయకులు అంతే డబ్బు ఎక్కువై వ్యాపారాలు పెట్టుకొని నిమ్మలంగా వుండాలని చూస్తున్నారు. మీ పార్టీలు, పంచాయితీలు అన్ని పై మాటలే." అన్నాడు శంకరం.

"నువ్వు చెప్పేది నాకర్థం కాలే" అన్నాడు నాగమల్లరెడ్డి.

"ఆ పిచ్చోడు మనము ఒకటే.  ఏదో ఆశ తోనో, బాదతోనో కడుపు కాలి అల్లరి చేసినాం కడుపు నిన్దుతానే ఎవరి జోలీ  వద్దు, సల్లంగ వుండాలని చూస్తాం" అన్నాడు శంకరం.

"యం.యల్.ఎ.తో మాట్లాడి ఊరికి బోతా, పెండ్లి కడప లో. తప్పకుండా ఇంట్లో అందరూ రావాలె" అని నాగమల్లరెడ్డి బయలుదేరినాడు.

**********

యం.యల్.ఎ. వరండా లోనే వున్నాడు.

"నమస్తే సార్ " అన్నాడు నాగమల్లరెడ్డి.

"రా మల్లారెడ్డి రా కూర్చో , కూతురి పెండ్లి అంట కదా" అన్నాడు యం.యల్.ఎ.

"అవును సార్ ఇదో పెండ్లిపత్రిక అందరూ రావాలె కడప లో పెండ్లి" అన్నాడు నాగమల్లరెడ్డి.

"నేను రాకుండా పెండ్లి యెట్ల జరుగుతాది?, ఓ మీ  వియంకుడు, అయన భార్య ఇద్దరు టీచర్లు, మంచి సంబంధం శుభం" అన్నాడు యం.యల్.ఎ.

చుట్టు కూచున్న వాళ్ళతో పది నిమిషాలు అని "మల్లారెడ్డి లోపలికి రా " అని ఇంట్లోకి పోయినాడు యం.యల్.ఎ.వెనుకనే నాగమల్లరెడ్డి పోయినాడు. హాల్లో ఇద్దరు సోపా లో కూర్చున్నారు.

# నట్టు సచ్చింది

"బొంచేసినావ?" అడిగినాడు యం.యల్.ఎ.

"ఆ చేసినా" అన్నాడు నాగమల్లరెడ్డి.

"ఊరిలో  ఎం  జరిగిందో అంతా పూసగుచ్చినట్లు చెప్పు " అన్నాడు  యం.యల్.ఎ.

శంకరానికి చెప్పిందంతా మల్లా యం.యల్.ఎ. కు చెప్పాడు నాగమల్లరెడ్డి.

అంతా విని "సంబంధం కలుపుకుంటున్నావా?"  అన్నాడు యం.యల్.ఎ.

"సార్! మీ రెట్ల చెపితే అట్లా చేస్తా, మీకు తెలియకుండా ఏమి చేయను"  అన్నాడు నాగమల్లరెడ్డి.

"మీరు కలుసుకుంటే నాకు సంతోషం, కలవమనే నే ననేది, ఏదో అయిపోయింది, అయిపోయింది. ఏరా దస్తగిరీ

మొన్న అన్నం తింటా అనుకోలే వాళ్ళు కలిస్తే సాలు; మనదేముంది అని" అన్నాడు యం.యల్.ఎ.

"మియ్య, బిబి  రాజి క్యా కరేగా ఖాజీ " అన్నాడు దస్తగిరి వంత పలకమన్నడనే సంతోషముతో.

"సరే సార్ నేను పోయిస్తా. పెండ్లికి తప్పకుండా రావాలె" అని లేచి నిలబడ్డాడు నాగమల్లరెడ్డి.

యం.యల్.ఎ. లేచి నాగమల్లరెడ్డి భుజంపై చేయి వేసి " తప్పకుండా వస్తాగాని, కొండారెడ్డి మేనత్త కొడుకు పెద్ద కరెంటు ఇంజినీరు భోపాల్లో వుండాడు, అతను మన దగ్గరికి వస్తాడేమో కనుక్కో , నేను పెండ్లిలో కొండారెడ్డితో మాట్లాడుతాలే, పోయి రాపో " అని నాగమల్లరెడ్డిని  సాగనంపాడు యం.యల్.ఎ.

*********************************************************************************

**"ఒక చేలో నట్టు చంప –ఒక కావ్యము రాసినట్టు" – వై .సి .వి.రెడ్డి. ఒక రకం గడ్డి చేలో పడితే చేనంత అల్లుకుని ఎంత చేసినా చావదు,పంటకు చెడుపు.**

యమ్మనూరు ప్రభాకర రెడ్డి. `HIG-222, రోడ్ నె. 5 టౌన్ షిప్, నియర్ రిమ్స్,కడప - 516002.   సెల్: 8985545605  Mail : umpr1984@gmail.com



–యమ్మనూరు ప్రభాకర రెడ్డి – 14/07/17

(ఒక రకం గడ్డి చేలో పడితే చేనంత అల్లుకుని ఎంత చేసినా చావదు,పంటకు చెడుపు.

**"ఒక చేలో నట్టు చంప –ఒక కావ్యము రాసినట్టు" – వై .సి .వి.రెడ్డి)**

# నట్టు సచ్చింది

6

–యమ్మనూరు ప్రభాకర రెడ్డి – 14/07/17

(ఒక రకం గడ్డి చేలో పడితే చేనంత అల్లుకుని ఎంత చేసినా చావదు,పంటకు చెడుపు.

**"ఒక చేలో నట్టు చంప –ఒక కావ్యము రాసినట్టు" – వై .సి .వి.రెడ్డి)**